క్లుప్తంగా

నూతన సచివాలయ భవనం ప్రారంభం


భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ బాబులు

రోలుగుంట: సచివాలయ వ్యవస్థతో బహుళ ప్రయోజనాల ఉన్నాయని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కృషితో కె.నాయుడుపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని సర్పంచ్ గుములూరి బాబులతో కలసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఏ పనికైనా మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా సమస్య లేదని, హెల్త్ క్లినిక్, వ్యవసాయ కార్యాలయం, రెవెన్యూ శాఖ తదితర ప్రభుత్వ శాఖల పనులు ఇక్కడే అందుబాటులోకి వచ్చాయన్నారు.

కల్వర్టు, ఆలయాల నిర్మాణాలకు శంకుస్థాపన


వీరపురాజుపేటలో కృష్ణుడి ఆలయ నిర్మాణ శంకుస్థాపనలో ఎంపీపీ, తదితరులు

మాకవరపాలెం: నూతనంగా నిర్మించనున్న దేవాలయాలకు, కల్వర్టులకు ఎంపీపీ రుత్తల సత్యనారాయణ శనివారం శంకుస్థాపన చేశారు. వీరపురాజుపేటలో రూ.10 లక్షలతో కృష్ణుడి దేవాలయం, చింతలూరులో రూ.12.50 లక్షలతో కల్వర్టు నిర్మించనున్నారు. వెంకయ్యపాలెంలో రామాలయం, చినరాచపల్లిలో అడవి రాజులబాబు ఆలయాల నిర్మాణాలకు వైస్ ఎంపీపీ రాజారావు, సర్పంచ్ అయ్యప్ప శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, సేవాదళ్ మండలాధ్యక్షుడు ఇటంశెట్టి శ్రీను, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, నాయకులు రుత్తల నాయుడు, భద్రాచలం, మూకల బాలకృష్ణ, బుచ్చిబాబు, సన్నిబాబు, రమణ పాల్గొన్నారు.

ఆలిండియా ఆర్ట్ పోటీల్లో పతకాల పంట


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం వరప్రసాద్, ఉపాధ్యాయులు

రోలుగుంట: డ్రీమ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్ పోటీల్లో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అయిదుగురు విద్యార్థులు పతకాలు కైవసం చేసుకున్నారు. వీరిలో ముగ్గురికి స్వర్ణం, ఇద్దరికి సిల్వర్ పతకాలు లభించాయి. హెచ్‌ఎం డి.ఎస్.ఎస్.వరప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 2న డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ విజయవాడ, కె.ఎల్ యూనివర్సిటీ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన 11వ ఆలిండియా చిల్డ్రన్ అండ్ యూత్ ఆర్ట్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన అయిదుగురు విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. శనివారం వీరిని హెచ్‌ఎం, తదితరులు అభినందించారు.

జైతవరంలో ఇంటింటికీ కుళాయి నీరు


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

చీడికాడ: జైతవరంలో జల్ జీవన్ మిషన్ నుంచి రూ.90 లక్షలతో 60 వేల లీటర్ల వాటరు ట్యాంకు, పైపులైన్, ఇంటింట కుళాయిలు ఏర్పాటు చేశామని, త్వరలో నీటిని విడుదల చేయనున్నామని ఎంపీపీ కురచా జయమ్మనారాయణ మూర్తి తెలిపారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో ఇక్కడ తాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రెడ్డి బలరాం, కురచా అప్పలనాయుడు, కురచా రామకృష్ణ, బొబ్బిలి దేముళ్లు, కురచా కుమారి, బొబ్బిలి రమణ పాల్గొన్నారు.

620 మంది బైండోవర్

మాకవరపాలెం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 620 మందిని బైండోవర్ చేసినట్టు ఎస్‌ఐ రామకృష్ణారావు శనివారం తెలిపారు. మండలంలోని 31 పంచాయతీల పరిధిలో ఎలాంటి గొడవలు తలెత్తకుండా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన 620 మందిని ముందస్తుగా బైండోవర్ చేశామన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు

- పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా ముత్యాలనాయుడు, ధర్మశ్రీ, గణేష్‌లకు టికెట్ల కేటాయింపు
- నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల ప్రజల హర్షం


నర్సీపట్నంలో సంబరాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

నర్సీపట్నం: వైఎస్సార్‌సీపీ నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమైంది. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలతో జై గణేష్, జైజై గణేష్ నినాదాలు చేశారు. దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. పార్టీ శ్రేణుల సంబరాలతో పార్టీ కార్యాలయం, టౌన్‌లో సందడి వాతావరణం నెలకొంది. మిఠాయిలు పంచిపెట్టారు. అభ్యర్థుల జాబితా ప్రకటిస్తుండగానే పార్టీ శ్రేణులు జెండాలతో రోడ్డు మీదకు వచ్చి ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే గణేష్‌కు టికెట్ కేటాయించిన సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మరోసారి భారీ మెజార్టీతో గణేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి సీఎంకు కానుకగా ఇస్తామన్నారు. మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, పార్టీ టౌన్ అధ్యక్షులు ఏకా శివ, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనువాసరావు, కౌన్సిలర్ కర్రి చైతన్య, యూత్ అధ్యక్షులు ధనిమిరెడ్డి ప్రసాద్, పార్టీ నాయకులు పెట్ల అప్పలనాయుడు, బేతిరెడ్డి విజయ్, దేవాడ సత్యనారాయణ, గుడివాడ లోవరాజు, కణితి వాసు, కవి, దేవత అరుణ తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: వరుసగా మూడోసారి నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు సీటు కేటాయించడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద శనివారం మధ్యాహ్నం బాణసంచా కాల్చి, కేక్ కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఎంపీపీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాజారావు, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు హరిబాబు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను పాల్గొన్నారు.

ధర్మశ్రీకి పలువురి అభినందనలు

రావికమతం: వైఎస్సార్‌సీపీ చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం ధర్మశ్రీని పార్టీ అధిష్టానం ప్రకటించడంతో హర్షం వ్యక్తమైంది. ఎంపీపీ పైల రాజు, పార్టీ మండలాధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, మాజీ జెడ్పీటీసీ ఆశరి వాసుగోవిందరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు శనివారం చోడవరంలో ధర్మశ్రీని కలిసి అభినందించారు. గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

బుచ్చెయ్యపేట: చోడవరం నియోజకవర్గ టికెట్‌ను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీకి కేటాయించడంపై మండల నాయకులు సంబరాలు చేసుకున్నారు. శనివారం పలు గ్రామాల్లో జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, కోఆపరేటివ్ పర్సన్ ఇన్‌చార్జులు మోటారి చిన్నంనాయుడు, సుంకరి శ్రీను, ఎల్లపు గోవింద, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సంబరాలు చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. సీఎం జగనన్నను, విప్ ధర్మశ్రీని రెండోసారి గెలిపించుకుంటామని తెలిపారు.

'బూడి' టికెట్ కేటాయింపుపై హర్షం

దేవరాపల్లి: మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడిని అధిష్టానం ప్రకటించడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. దేవరాపల్లిలో శనివారం రాత్రి జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి జై జగన్, జై బూడి, కావాలి జగన్, రావాలి జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, రైవాడ మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, దీవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడో సారి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు టికెట్ కేటాయించడంపై పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. శనివారం మాడుగులలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, పార్టీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, మండల సచివాలయాలు కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాస రావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు హర్షం..

మూడోసారి మాడుగుల ఎమ్మెల్యే టికెట్‌ను డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకు ఇవ్వడం పట్ల చోడవరం చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలే తమ పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు. ముత్యాలనాయుడిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎంకు బహుమతిగా అందిస్తామన్నారు.

అభాగ్యులకు ఆపద్బాంధవి సీఎం సహాయ నిధి

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- 9 మందికి రూ. 9.45 లక్షల చెక్కుల పంపిణీ


ఎ.కొత్తపల్లికి చెందిన కోడి ఎరుకులకు చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి


మాడుగుల: కింతలికి చెందిన కొండాజీకి చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

దేవరాపల్లి: ఎంతోమంది అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారికి, ఆపరేషన్లు చేసుకుని ఆరోగ్యశ్రీ వర్తించని వారికి ఆపద్బాంధవిలా ఆదుకుంటుందన్నారు. శనివారం తారువ క్యాంప్ కార్యాలయంలో 9 మందికి రూ.9.45 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కోడి ఎరుకులు(ఎ. కొత్తపల్లి)కు రూ. 3 లక్షలు, గోగాడ వెంకటరావు(వెంకటరాజుపురం)కు 1.50 లక్షలు, పోతునూరు భవానీ(విజయనగరం)కి రూ.3 లక్షలు, రొంగలి రామునాయుడు(కొత్తపెంట)కు రూ. 35 వేలు, కుందిరి నిర్గుణశ్రీ(వైజాగ్) రూ. 35 వేలు, కోన ఈశ్వరమ్మ(కింతలి)కు రూ. 35 వేలు, పాము వెంకటరావు(సాగరం)కు రూ. 30 వేలు, షేక్ సులేమాన్(మాడుగుల)కు రూ.40 వేలు, బలిరెడ్డి హేమలత(చింతులూరు)కు రూ. 20 వేల చొప్పున సీఎం సహాయ నిధి మంజూరైంది. వీరంతా సీఎం జగన్‌తోపాటు డిప్యూటీ సీఎం బూడికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎ. కొత్తపల్లి, కొత్తపెంట, వెంకటరాజుపురం సర్పంచ్‌లు చింతల సత్యవెంకటరమణ, రొంగలి వెంకటరావు, దాసరి సంతోష్‌కుమార్, తదితర ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

వైద్య రంగానికి సీఎం జగన్ పెద్దపీట

చౌడువాడలో పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించిన ఎంపీపీ జగన్‌మోహన్


శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంపీపీ జగన్‌మోహన్, శివాజీరాజు

కె.కోటపాడు: పేదలకు మెరుగైన వైద్యం సకాలంలో అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చినట్లు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. చౌడువాడ పీహెచ్‌సీ ఆవరణలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలోనే చౌడువాడ పీహెచ్‌సీకి రూ.1.63 కోట్లతో నూతన భవన సముదాయం నిర్మించారన్నారు. పీహెచ్‌సీలో రోగులకు వైద్యంతో పాటు వైద్య పరీక్షలకు అవసరమయ్యే పరికరాలు అందుబాటులోనికి వచ్చినట్లు తెలిపారు. ఏపీఈడబ్ల్యూడీసీ ఏఈ ఆర్.రామావతారం, వైద్యాధికారి నిర్మల, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, రాజి శ్రీనివాసరావు, చల్లా సురేష్, వంటాకు గోవిందరావు, రామునాయుడు, రాజి అప్పలనాయుడు, బొడ్డు బుల్లిబాబు, కండిపల్లి కృష్ణ, రాపేటి మల్లునాయుడు పాల్గొన్నారు.

వడ్డాది పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా ఈశ్వరరావు


ఈశ్వరరావును అభినందిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు,నాయకులు

బుచ్చెయ్యపేట: వడ్డాది పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా చినఅప్పనపాలేనికి చెందిన కోవెల ఈశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పర్సన్ ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్న దొండా సన్యాసిరావు వ్యక్తిగత కారణాల వల్ల ఇటీవల రాజీనామా చేశారు. దీంతో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కృషితో ప్రభుత్వం ఈశ్వరరావును నియమించింది. శనివారం కోఆపరేటివ్ సొసైటీలో రైతు సంఘ నాయకుల సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సభ్య రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని ఈశ్వరరావు తెలిపారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, ఎంపీటీసీలు కోరుకొండ లీలావతి రమణ, ఇంటి అప్పారావు, డైరెక్టర్ పొలిమేర కాశి, రైతు సంఘ నాయకులు దొండా నాగేష్, సెక్రటరీ శాంతి అభినందించారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం


శివలింగానికి ప్రత్యేక పూజలు చేస్తున్న వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, ఆలయ కమిటీ

నర్సీపట్నం: అబిద్ సెంటర్‌లోని పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి ఆలయ కమిటీ వారు రూ.12 లక్షలు కేటాయించగా, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కృషితో ప్రభుత్వం రూ.48 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పెదపాటి గోవిదరావు, వైఎస్సార్‌సీపీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనువాసరావు, వైస్ చైర్మన్ రాజా, జాయింట్ సెక్రెటరీ కుమార్, నూకాలమ్మ దేవాలయం, సిద్ధి వినాయక ఆలయం చైర్మన్లు ధనిమిరెడ్డి నాగు, దేవత అరుణ, పెట్ల అప్పలనాయుడు, వార్డు ఇన్‌చార్జి కణితి అన్నపూర్ణ, కణితి వాసు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై 1930కి ఫిర్యాదు చేయండి


ఆన్‌లైన్ మోసాలపై గోడపత్రికల ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

చోడవరం రూరల్: ఆన్‌లైన్ మోసానికి గురైనట్టయితే 1930 నంబర్‌కు కాల్ చేయాలని ఎస్‌ఐ ఎస్.సూర్యనారాయణ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్ కమిటీ, ఎన్‌ఎస్‌ఎస్ మూడు యూనిట్ల ఆధ్వర్యంలో ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఆన్‌లైన్లో కనిపించే ప్రతి మెసేజ్‌పై క్లిక్ చేయడం, మరొకరికి ఫార్వర్డ్ చేయడం తదనంతర తీవ్ర పరిణామాలను ఎదుర్కొనే పరిసితులను ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ టి.రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా క్రేజ్‌లో పడి తమ భవిష్యత్తుకు ముప్పు తెచ్చుకోవద్దన్నారు. విద్యార్థులు తమ ఫోన్ నంబర్లను తెలిసినవారికి మాత్రమే ఇవ్వాలని శిరీష సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు డి.మాల్యాద్రి, డాక్టర్ రత్నభారతి, బి.పిచ్చమ్మ ఆన్‌లైన్లు మోసాలు చోటుచేసుకునే తీరుతెన్నులను వివరించారు. తొలుత గోడపత్రికలను ఆవిష్కరించారు. సీనియర్ ఉపన్యాసకులు ఎస్.ఎం.రఫీయుద్దీన్, లక్ష్మీమంగమ్మ, ఐ.వి.వి.సత్యవతి, జి.నారాయణ మూర్తి, హెచ్.జ్యోతి పాల్గొన్నారు.

నిరాశ్రయులకు వైద్య పరీక్షలు


వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్లు రామకృష్ణ, అప్పలనాయుడు

నర్సీపట్నం: మున్సిపాలిటీలోని నిరాశ్రయుల వసతిగృహం (నైట్ షెల్టర్)లో మెప్మా ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఇక్కడ నిరాశ్రయులకు బీపీ, సుగర్, తదితర దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసిన వైద్యులు మందులు పంపిణీ చేశారు. వేసవి ప్రారంభం కావడంతో వసతిగృహానికి మెప్మా వారు వాటర్ ఫిల్టర్ బహూకరించారు. దీన్ని మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, మెప్మా పీడీ సరోజిని ప్రారంభించారు. నిరాశ్రయులకు పండ్లు పంపిణీ చేశారు. మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు బాధ్యతల స్వీకరణ


ప్రిన్సిపాల్ పద్మావతికి పుష్పగుచ్ఛం అందిస్తున్న అధ్యాపకులు


ప్రిన్సిపాల్ శోభారాణి

నర్సీపట్నం: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అలుగు శోభారాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. పరవాడ హిందీ అధ్యాపకురాలిగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బి.వి. పద్మావతి బాధ్యతలు చేపట్టారు. దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ అధ్యాపకురాలిగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. వీరికి ఆయా కళాశాలల అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పరీక్ష సామగ్రి పంపిణీ


పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్న రమణ, హెచ్‌ఎం

దేవరాపల్లి: కాశీపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతికి చెందిన 50 మంది విద్యార్థులకు దాతలు సమకూర్చిన పరీక్ష సామగ్రిని జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ సభ్యుడు కె.వి.రమణ పంపిణీ చేశారు. హెచ్‌ఎం పి.బి.టి. సుందరి సమక్షంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక మండలాధ్యక్షుడు కొరుపోలు శ్రీనుతో కలిసి వీటిని అందజేశారు.

పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

చోడవరం రూరల్: మండలంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు ఎంఈవోలు ఎస్.జయలక్ష్మి, కె.సింహాచలం తెలిపారు. మండలంలో 1,281 మంది విద్యార్థులు ఆరు కేంద్రాల్లో పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో 1,113 మంది రెగ్యులర్, 168 ప్రైవేటు, 106 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో 345 మంది విద్యార్థులు, జెడ్పీ బాలికోన్నత పాఠశాల కేంద్రంలో 240, సూర్య మహితి పాఠశాలలో 206, భాష్యం ఉన్నత పాఠశాలలో 238 మంది పరీక్ష రాయడానికి ఏర్పాట్లు చేశారు. గోవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 225 రెగ్యులర్, 43 ప్రైవేటు, లక్కవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 82 రెగ్యులర్, 17 ప్రైవేటు విద్యార్థులు పది పరీక్షలు రాయాల్సి ఉంది. ఈ ఆరు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్టు ఎంఈవోలు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు.

దేవరాపల్లి: మండలంలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈవో బి. పడాల్‌దాస్ తెలిపారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. దేవరాపల్లి పరీక్ష కేంద్రంలో 10 గదులు కేటాయించామని, 230 మంది ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు హాజరవుతారన్నారు. తెనుగుపూడి గురుకుల విద్యాలయం పరీక్ష కేంద్రంలో 9 గదులు కేటాయించామని, 213 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అరగంట వరకు మాత్రమే ఆలస్యమైన పరీక్షకు అనుమతిస్తామన్నారు.

తోటల పెంపకంపై దృష్టి


యువ రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

బుచ్చెయ్యపేట: గ్రామీణ యువత వ్యవసాయ రంగంపై దృష్టి సారించి అధిక పంట దిగుబడులు, ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కొండెంపూడి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ రాజ్‌కుమార్ తెలిపారు. ఆత్మ సౌజన్యంతో కేవీకేలో ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు తోటల యాజమాన్యం నిర్వహణపై గ్రామీణ యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. తొలిరోజు శనివారం శాస్త్రీయ పద్ధతుల్లో తోటల సాగు, సస్యరక్షణ చర్యలు, అధిక పంట దిగుబడులు, ఎగుమతులపై పలువురు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. పంటలు, సాగు విధానం, తోటల ఎదుగుదల పంట దిగుబడులపై పలువురు రైతుల సందేహాలకు శాస్త్రవేత్తలు ఎస్ సత్తిబాబు, ఎ. సౌజన్య, ఎస్. కిశోర్‌కుమార్, పి. బాబు నివృత్తి చేశారు. పలు గ్రామాలకు చెందిన యువ రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి..

- అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరాం


మాట్లాడుతున్న ఆర్డీవో హెచ్.వి.జయరాం

నర్సీపట్నం: ఎన్నికల ప్రవర్తన నియమావళి జూన్ 4వ తేదీ వరకు అమల్లో ఉంటుందని నర్సీపట్నం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హెచ్.వి.జయరాం శనివారం పేర్కొన్నారు. 4వ విడతలో ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందన్నారు. రాజకీయ పార్టీ నాయకులు, ఆఫీసర్లు ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి పని చేయాలన్నారు. ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్తే సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల్లో 2,08,878 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా 265 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు.

243 కేంద్రాల పరిధిలో ఎన్నికల కోడ్

చోడవరం: స్థానిక అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 243 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని రిటర్నింగ్ అధికారి, అనకాపల్లి ఆర్డీవో ఎ.జి.చిన్నికృష్ణ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో రాజకీయ పార్టీల బ్యానర్లు, గోడలపై ప్రకటనలు వెంటనే తొలగించాలని, రాజకీయ నేతల విగ్రహాలపై ముసుగులు వేయాలని కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలకు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను అప్రమత్తం చేశామన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నికృష్ణ

కె.కోటపాడు/మాడుగుల/మాకవరపాలెం: ఎన్నికల కోడ్ అమలుల్లోకి వచ్చినందున గ్రామాల్లో రాజకీయ పార్టీల హోర్డింగ్‌లు తొలగించాలని పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, బీఎల్‌వోలను మాడుగుల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వి.సత్యవాణి, కె.కోటపాడు మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి, మాకవరపాలెం తహసీల్దార్ మురళీమోహనరావు ఆదేశించారు. ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బీఎల్‌వోలు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నేతల ఫొటోలను తొలగించాలన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. తహసీల్దార్లు టి. సత్యనారాయణ, జె.ఈశ్వరమ్మ, డీటీలు డి.రమేష్, శంకర్రావు, ఎంపీడీవో అప్పలరాజు, నందకిశోర్, ఈవోపీఆర్డీ సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

కామకూటానికి రోడ్డు నిర్మాణం



మాడుగుల: గిరిజన గ్రామం కామకూటానికి రవాణా సౌకర్యం కలిగింది. ఈ గ్రామానికి కొండ బాటలు తప్ప రోడ్డు సౌకర్యం లేదు. గత టీడీపీ పాలకులు హామీలకే పరిమితమయ్యారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఇక్కడ కొండగెడ్డపై వంతెనతోపాటు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.3.80 కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతం పనులు చేస్తున్నారు.

ఆలయాల నిర్మాణంతో ప్రజల్లో భక్తిభావం


ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి

నాతవరం: గ్రామాల్లో ఆలయాలు నిర్మించడం ద్వారా ప్రజల్లో భక్తిభావం పెరుగుతుందని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. సరుగుడు పంచాయతీ శివారు అచ్చంపేటలో గంగాదేవి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో పనులు చేసేందుకు ఎంపీపీ లక్ష్మణమూర్తి శనివారం భూమి చేశారు. గిరిజనలు ఆరాధ్య దైవం గంగాదేవి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గణేష్ కృషితో నిధులు మంజూరు కావడం ఆనందాయకమన్నారు. సుందరకోట సర్పంచ్ కొండపల్లి రాజు, పీసా కమిటీ కార్యదర్శి నందా సుబ్బారావు, వార్డు మెంబరు నూకాలమ్మ, గ్రామపెద్దలు పోతురాజు రాజుబాబు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఏటిగైరంపేటలో చలివేంద్రం ప్రారంభం


మజ్జిగ అందిస్తున్న దృశ్యం

గొలుగొండ: పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఏటిగైరంపేటలో చలివేంద్రం ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు వై. పరమేష్, గోపాల్, రమేష్, సంతోష్ సూర్యప్రతాప్ వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, రమాదేవి తెలిపారు.